# ఏర్పరచబడిన మరియు నశించిపోయిన ఇశ్రాయేలీయులు

## Israel, the Elect and the Lost

**పాఠ్యోద్దేశము:** రక్షణను కోల్పోయిన ఇశ్రాయేలీయుల పట్ల దేవుని బోధకులు మరియు ప్రవక్తలు తప్పిపోలేదని చూపించు నిమిత్తం పౌలు "సాహిత్యపర ఆటంకముల జాబితా" ద్వారా తన పాఠకులను తీసుకువెళ్లుచుండగా తన ఆలోచనా సరళిని అనుసరించుట.

**లేఖనము :** రోమా 10:11-11:10.

### ఉపోద్ఘాతము

దేవుని మాట ఎలా తప్పిపోలేదను విషయాన్ని గూర్చిన విశాల సంభాషణలో మన లేఖన భాగము "మధ్య పాత్ర" పోషిస్తుంది (రోమా 9:1-11:36). **"నీతిమంతుడు విశ్వాస మూలమున జీవించును"** అను పత్రిక అంతటి యొక్క అంశానికి ఆధారముగా ఈ సంభాషణ ఉంటుంది. సర్వలోకానికి సువార్తను ప్రకటించుమని అపొస్తలులకు మరియు సంఘానికి యేసు ఇచ్చిన ఆజ్ఞ ఫలితంగా జరిగిన వాటికి "సరిగ్గా సరిపడునదిగా" పౌలు పత్రిక ఉంది (మత్తయి 28:18-20). రోమా సామ్రాజ్యం క్రింద ఉన్న వారిని వెదకి రక్షించుటకు యేసు నియమించిన పని యొక్క విజయము మీద దృష్టి నిలుపుట అవసరం. సమకాలీన చిత్రాన్ని మనం పొందడానికి ఈ పత్రిక వ్రాయ బడుతుండగా పౌలు ఎక్కడున్నాడు మరియు యెరూషలేములో ఏమి జరుగు చున్నదను విషయాలపై మనం దృష్టిపెట్టవచ్చు (రోమా 15:23-27; అపొ. కార్య. 21:17-21).

సాధారణ చిత్రము: దాదాపు మూడు దశాబ్దాలుగా యేసు దేవుని కుడి పార్శ్వమునుండి ప్రపంచవ్యాప్త సువార్తీకరణ ఉద్యమాన్ని నడిపిస్తున్నాడు. రోమా సంఘానికి పౌలు పత్రికను వ్రాయక రెండు దశాబ్దాలకు ముందు యేసు అన్యులకు "విశ్వాస ద్వారాన్ని" తెరిచాడు (అపొ. కార్య. 14:27). యెరూషలేములోను మరియు చుట్టునున్న వేలకొలది యూదులు మార్పు పొందారు. ఇంకా ఎక్కువగా వేల సంఖ్యలో నమ్మికయుంచారు, కాని ధర్మశాస్త్రము మరియు సున్నతికి సమర్పించుకున్నవారిగా ఉండిరి. రోమా సామ్రాజ్యమునందు చాలా ప్రధాన పట్టణాలలో గ్రేసియన్ యూదులు మార్పు చెందారు. ఇశ్రాయేలుకు బయట క్రీస్తు సంఘాలన్నిటిలోను అన్యుల శాతమే ఎక్కువ (రోమా 16:16).

ఈ పరిస్థితి పౌలు వ్రాసిన పత్రికల అవసరాన్ని కలుగచేసింది. రోమా 12:3-8లో తెలియజేయబడిన భావన చుట్టూ, సంఘాలు వ్యవహార నిర్వహణ జరిగించుకొనును. వారు క్రీస్తు శరీరము వలె పనిచేయుట అనేది వారి పట్ల దేవుని లక్ష్యమైయున్నది. వారు కుటుంబముగా బ్రతికి పనిచేయుట వారికవసరమని దీని అర్థము. ఈ స్థాయిలో సహవాసం కలిగియుండునట్లు ప్రయాసపడుటలో ఒక్క మానవ కుటుంబం తప్ప మరి ఏ ఇతర వ్యవస్థలును ఉండవు. వాస్తవానికి కుటుంబము అనేది సంఘాలకు ఒక నమూనా (ఎఫెసీ. 5:22-24, 32). రోమా 12:9-13లో వివరించబడిన అదే విధమైన సంఘంగా ఉండునట్లు సంఘాలన్నియు ప్రయాసపడును. రోమాలో ఉన్న సంఘాలు బాగానే వున్నాయి; అయిననూ, పౌలు పత్రికకు అవసరమున్నది. వాస్తవానికి, అతని చెయ్యి పరిశుద్ధాత్మ ద్వారా యేసు సాధనంగా "దేవుని బుద్ధి జ్ఞానముల బాహుళ్యము"ను బయలుపరచుటకు ఉపయోగింపబడినది (రోమా 11:33).

దేవుని కృపలు మరియు అబ్రాహామునకు వాగ్దానములను గూర్చి స్పష్టమైన అవగాహన కలిగియుండుట సంఘాలకు అవసరమై యుండుట తేటగా కన్పిస్తున్నది. దేవుని వాగ్దానాలు అన్యులతో ఏలాగు సంబంధము కలిగియున్నవో వారు తెలుసు కొనుట ప్రాముఖ్యంగా వారికి అసవరం, దీనినంతటిని రోమా పత్రిక తేటపరచింది.

మన వాక్య భాగములో మనం పనిచేయాల్సిన అవసరమున్న ఆటంకపరచు అభ్యాసము అనేది పాతనిబంధన ప్రవక్తల నుండి వచ్చే జవాబులతో కూడిన అలంకారిక ప్రశ్నల సముదాయము. ఇది ఒక సులభమైన అభ్యాసము; అయిననూ, మనం గ్రంథకర్త శైలిని అనుసరించడంలో జాగ్రత్తగా ఉండాలి. అలంకారిక ప్రశ్న అంటే అప్పటికే జవాబు తెలిసిన వ్యక్తిని మరలా అడిగే ప్రశ్న. ఇది ఆలోచనను రేకెత్తించడానికి ఉపయోగించే సాహిత్యపరమైన సాధనము.

### పాఠము

*ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయువాడెవడో వాడు రక్షింపబడును.* *రోమా 10:13.*

ఇది ప్రపంచ సువార్తీకరణకు నినాదమైయున్నది. ఈ సందర్భంలో పౌలు యెషయా 28:16 నుండి వాక్య భాగాన్ని ఎత్తి చూపాడు. "ఆయనయందు విశ్వాస ముంచు వాడెవడును సిగ్గుపడడని లేఖనము చెప్పుచున్నది" (10:11). వెంటనే పౌలు దానిని ఇలా వ్యాఖ్యానించాడు, "యూదుడని గ్రీసు దేశస్థుడని భేదము లేదు" (10:12). బాగా అతిశయపడే విశ్వాసి అయిన యూదుడు లేదా అన్యుడు మార్గం తప్పి నడుస్తూ వుంటే, సంఘ సహవాసపు కూడికలో పై లేఖనం బలపరిచే ఒక మంచి ప్రకటన.

రోమా 9:6లో పౌలు చేసిన "నెట్టివేయు" ప్రకటనతో పాటు అతడు ఇంకా ఎలా పనిచేస్తున్నాడో గమనించుము. "అయితే దేవునిమాట తప్పిపోయినట్టుకాదు." పౌలు సరిచేయాలనుకొన్న అంశాన్ని అనుసరించే సంభాషణ ఏమిటంటే ఇప్పటికీ నశించిపోయినవారుగా ఉన్న యూదులు అవకాశాన్ని జారవిడుచుకున్న ప్రజలు. అయితే దేవుని వాక్యం గాని, దాన్ని ప్రకటించినవారుగాని యూదులను తప్పిపోయినట్లు చేయలేదు.

ఇంతకు ముందే పౌలు చెప్పిన అంశము యొక్క ఆలోచనా క్రమంలో మనం అడుగు పెట్టాలంటే "ప్రార్థన చేయువాడెవడో" అను దానిపై దృష్టి పెట్టాల్సిన అసవరముంది. ఈ క్రింది అలంకార రూపక ప్రశ్నల క్రమముతో అతడు కొనసాగిస్తాడు:

- వారు విశ్వసించని వానికి ఎట్లు **ప్రార్థన** చేయుదురు?
  వారు చేయలేరు.
- విననివానిని ఎట్లు **విశ్వసించుదురు**?
  వారు నమ్మలేరు.
- ప్రకటించువాడు లేకుండా వారెట్లు **విందురు**?
  వారు వినలేరు.
- ప్రకటించువారు **పంపబడని** యెడల ఎట్లు **ప్రకటించుదురు**?
  వారు ప్రకటించలేరు.

పైన చెప్పబడినవి అలంకార రూపక ప్రశ్నలైయుండగా, జవాబులు స్పష్టంగానే ఉన్నాయి. ఇశ్రాయేలు రక్షింపబడలేదు; అయిననూ ఇది చర్చించాల్సిన విషయం కాదు. పౌలు జవాబు చెప్పే ప్రశ్న ఏమిటంటే; ఏ వైపునకు నింద మోపడానికి వ్రేలు చూపాలి? దేవునివైపా, ఆయన పంపిన సేవకులవైపా లేదా వాస్తవానికి తప్పిపోయిన ఇశ్రాయేలు వైపా? ఒక న్యాయవాది భౌతిక ఇశ్రాయేలు తరపున వారు రక్షింపబడక పోవుటకు నిందలేనివారని ప్రకటించవచ్చు. **దేవుడు ఇశ్రాయేలు విషయంలో ఒకవేళ తప్పిపోతే** ఇది నిజమవుతుంది. ఈ అవకాశాన్ని బట్టి పౌలు ద్వారాన్ని మూసివేస్తున్నాడు. అతడు దీనిని ఎలా చేసాడో మనం చూద్దాం.

అతడు యెషయా 52:7లో నుండి ఒక వాక్యంతో ప్రారంభిస్తున్నాడు, "ఉత్తమ మైన వాటిని గూర్చిన సువార్త ప్రకటించు వారి పాదములెంతో సుందరమైనవి" (10:15). చివరి అలంకారిక ప్రశ్నను ఇది ఎలా ఖండిస్తుందో గమనించుము. వాస్తవానికి, ఒక వేళ యెషయా ప్రవచనం గనుక క్రీస్తును గూర్చి అయితే, అప్పుడు దేవుడు చాలా సుందరమైన పాదములు గల **బోధకుడ్ని పంపాడు**. దేవుడు ఉత్తమమైన బోధకుల్ని పంపాడు. ఆయన తన కుమారుడ్ని మెస్సీయాగా పంపాడు. ఆయన దేవుని రాజ్యమును గూర్చి గొప్ప బోధకుడు మాత్రమే కాదు, రాజ్య పౌరుల జీవితమునకు కూడా "గొప్ప బోధకుడు". (మత్తయి 23:8; యోహాను 14:6,7).

ఆయన వర్తమానము మరియు ఆయన జీవిత విధానము అనేవి మూలరాయిగా ఉన్నవి. ఈ మూలరాయిపై దేవుని రాజ్యము యొక్క ఆయన రాజరికము ఇప్పుడు భూమి మీద పనిచేస్తుంది (యెషయా 8:14; 28:16; రోమా 9:33). సాతాను రాజ్యములోనుండి దేవుని రాజ్యపౌరులు బయటికి పిలువబడిన ఒక మూలరాయి సూత్రము ఏమిటంటే, "వినుట వలన విశ్వాసము కలుగును. వినుట క్రీస్తును గూర్చిన మాట వలన కలుగును" (రోమా 10:17). నశించినవారు తప్పక క్రీస్తు వాక్కును **వినాలి**, విని యేసుక్రీస్తును గూర్చి బోధింపబడిన దానియందు **విశ్వాసముంచాలి**. కేవలం ఆయన సిలువపై చేసిన దానిని గూర్చి మాత్రమే కాదు, కాని ఆయన బోధించిన ప్రతి మాటను విశ్వసించాలి.

అయిననూ, ఇశ్రాయేలీయులందరు సువార్తను అంగీకరించలేదు. 10:16. చాలామంది యూదులు రక్షించబడ్డారు కాని ఇంకా **అనేక మంది రక్షింపబడలేదు**. పైన ఉన్న జాబితానందున్న ప్రశ్నలకు ఒక్కొక్కదానికి పౌలు ఎలా పరిష్కారమిస్తూ ఉన్నాడో గమనించుము. సువార్తను ప్రకటించడానికి దేవుడు ఎవరో ఒకరిని పంపాడు మరియు ఆయనే మూడు సంవత్సరాలకు పైగా ప్రకటించాడు. పరిశుద్ధాత్మ సహాయంతో ప్రకటించడానికి అపొస్తలులను కూడా యేసు సిద్ధపరిచాడు. వర్తమానము **బయటకి వెళ్లెను** దేవుడు, యేసుక్రీస్తు, పరిశుద్ధాత్మ మరియు అపొస్తలులు తమ పనిని వారు జరిగించారు.

జాబితాలో తర్వాతి ప్రశ్న: సరే, ఇశ్రాయేలీయులు వినే అవకాశాన్ని పొందలేదేమో. అయితే పౌలు ఈ మాటను తప్పు పట్టే దావీదు కీర్తనను చూపాడు, "వాటి కొలనూలు భూమియందంతట వ్యాపించియున్నది. లోక దిగంతముల వరకు వాటి ప్రకటనలు బయలువెళ్లుచున్నది" (కీర్తన 19:4).

మంచిది, వారు విన్నారు. అయితే వారు గ్రహించియుండక పోవచ్చు! ఒక వ్యక్తి అతడు లేదా ఆమె గ్రహించని వర్తమానాన్ని విశ్వసించలేరు. మోషే తన జీవిత ముగింపు దగ్గరలో అతడు పొందుపరచిన గొప్ప కీర్తనలలో ఒక కీర్తన నుండి మోషే సాక్ష్యము వాడబడింది (ద్వితీ. 31:21). దేవుని ప్రజలు కాని వారి చేత ఇశ్రాయేలుకు రోషం పుట్టించు కాలమును గూర్చి అతడు ముందుగా చెప్పాడు. క్రీస్తును స్వీకరించని యూదులకు రోషం కలగాలని అన్యుల నుండి వచ్చిన క్రైస్తవులను అతడు కోరు కోవడానికి పౌలు కూడా మోషే ఆలోచనను తీసుకొనియుండవచ్చు 11:14 చూడుము.

మోషే చెప్పింది చెల్లునట్లు పౌలు యెషయాను కూడా జ్ఞాపకం చేస్తున్నాడు. యెషయా మరొక అడుగు ముందుకువేసాడు. దేవుని ప్రవక్తలు మరియు బోధకులు ప్రకటించిన వాక్యాన్ని ఇశ్రాయేలీయులు విన్నారు, కాని వారు గ్రహించలేదను ఆలోచన **హాస్యాస్పదమైనదిగా** ఉన్నది. అన్యజనులు దేవుని వాక్యాన్ని విని అర్థంచేసుకొని విధేయత చూపారు. అయితే యూదులు ఎలా అర్థం చేసుకోలేదు? పౌలు చెప్పాడు, "జ్ఞాన సత్య స్వరూపమైన ధర్మశాస్త్రము గలవాడవైయుండి - నేను గ్రుడ్డి వారికి త్రోవ చూపువాడను, చీకటిలో ఉండువారికి వెలుగును, బుద్ధిహీనులకు శిక్షకుడను, బాలురకు ఉపాధ్యాయుడనై యున్నానని నీయంతట నీవే ధైర్యము

వహించు కొనుచున్నావు కావా?" (రోమా 2:19,20). మరొక మాటలో, యూదుడు తప్పిపోవడానికి కారణం "వివేకము కొరత" అని చెప్పడం హాస్యాస్పదము మరియు ఇది సరియైనది కాదు.

పద్నాల్గవ వచనంలో ఉన్న మొదటి అలంకారిక ప్రశ్నను జవాబుతో ప్రక్కన పెట్టడానికి, చాలా కాలం క్రిందట ఇశ్రాయేలీయులను గూర్చి దేవుడు యెషయాతో ఏమి చెప్పెనో దానిని అతడు చెప్పునట్లు పౌలు చేసాడు. బహుశా, పౌలు దేవుని తుది నిర్ణయాన్ని మాటలలో ఉంచాలని కోరేవాడు కాదు, పౌలు ఈ పత్రికను వ్రాయడానికి ముందు పౌలు వారిలో ఒకడైననూ చాలా కాలం క్రితం వాడు మాత్రం కాదు.

*ఇశ్రాయేలు విషయమైతే - అవిధేయులై యెదురాడు ప్రజలకు నేను దినమంతయు నా చేతులు చాచితిని అని చెప్పుచున్నాడు. రోమా 10:21.*

ఇశ్రాయేలీయులు వినడానికి, గ్రహించడానికి మరియు యేసుక్రీస్తు సువార్త యందు విశ్వాసముంచడానికి ప్రతి అవకాశాన్ని కలిగియున్నారనే వాస్తవం స్పష్టమైన తర్వాత, పౌలు మరొక ప్రశ్నను వేసాడు. అప్పుడు తన స్వంత ప్రశ్నకు తానే "కాదు" అని నొక్కి పలుకడంతో జవాబునిచ్చుకున్నాడు; "దేవుడు తన ప్రజలను విసర్జించెనా? అట్లనరాదు" (రోమా 11:1). పౌలు తన ప్రశ్నకు ఇచ్చిన జవాబు రోమా 9:6కు సంబంధించియున్నది. 4వ భాగము, మొదటి పాఠము నుండి సంగ్రహించిన భాగాన్ని దయచేసి చదువుము:

*ఏ సమయమందైనా గాని ఏ పరిస్థితినందైనా గాని దేవుని మాట తప్పిపోయెను అనే ఆలోచనకు ఎవ్వరూ తావివ్వకూడదని పౌలు కోరాడు. కాబట్టి, ఏమి అర్థం చేసు కోవాల్సిన అవసరమున్నదో దానిని స్పష్టం చేయడానికి పౌలు పయనమయ్యాడు.*

*అయితే దేవుని మాట తప్పిపోయినట్టుకాదు; ఇశ్రాయేలు సంబంధులు అందరు ఇశ్రాయేలీయులు కారు. రోమా 9:6.*

*పౌలు "ఇశ్రాయేలు" అనే పదాన్ని రెండు విధాలుగా వాడెనని గమనించుము; అయిననూ, దేవుని మాట ఎలా తప్పిపోలేదో ప్రభావవంతంగా చూపడానికి కేవలం మార్గమేమిటంటే ఇశ్రాయేలును సరిగా గుర్తించుట. కాబట్టి, అతడు రెండు సంగతులను కలిపి ఎత్తిచూపాడు. పౌలు పత్రిక రెండవ భాగమైన 9-11 అధ్యాయాలలో ఎక్కువ భాగాన్ని ఈ రెండు సంగతులను స్పష్టం చేయడానికి పౌలు ఇస్తున్న సమాచారం అధిగమిస్తుంది.*

ఈ రెండు చర్చాంశములు పౌలు పత్రికలోని రెండవ భాగంలో ఉన్న అతని ఆసక్తిని నడిపించే శక్తులుగా కనబడుతున్నాయి. ఈ లేఖన భాగములోని మొదటి భాగములో పదకొండవ అధ్యాయము నందు అబ్రాహాము సంతతివారమని చెప్పుకొను ప్రజల రెండు వర్గాలను పౌలు మరలా గుర్తించాడు. ఒకటి ఏమిటంటే, రక్షణలేని వారై యుండిన మరియు రక్షణ లేనివారైయున్న ఇశ్రాయేలీయులు - వారు రక్షింపబడని ఇశ్రాయేలు. వాస్తవానికి, పాత నిబంధనలో నశించిపోయినట్లుగా ఇశ్రాయేలు ఒక చరిత్రను కలిగియుండెను. దేవుడు ఈ ఉగ్రత ఘటముల యెడల మరింత సహనాన్ని కనుపరిచాడు (రోమా 9:22). ఫరోకు చేసినట్లుగా, ఇశ్రాయేలీయులు తమ స్వంత ఎన్నికను బట్టి నశించినవారై యుండగా వారి హృదయాలను కూడా దేవుడు కఠిన పరిచాడు. 11:8-10లో పౌలు వాడిన పాతనిబంధన లేఖనాలను చూడుము.

అబ్రాహాము మాకు తండ్రియని చెప్పుకొను **మరొక వర్గపు ప్రజలే** కృపచేత ఎన్నుకోబడిన **శేషము** (11:6,7). యేసును మెస్సీయాగా గుర్తించి ఆయనయందు విశ్వాసముంచిన అపొస్తలుడైన పౌలుతో పాటు ఇతర యూదులు ఈ వర్గానికి చెందిన వారే. విశ్వాసము ద్వారా దేవుని వాగ్దానములను స్వీకరించిన ప్రజలను ఈ వర్గము కలిగియుంటుంది (హెబ్రీ. 11:1-40). అప్పుడు ఇప్పుడు కూడా ఈ వర్గము అనేక జాతులకు సంబంధించిన అన్యులను కలిగియున్నది. దేవుడు మనల్ని కూడా ఎన్ను కొన్నాడు; కాబట్టి మనం దేవుడు ఏర్పాటుచేసుకొన్నవారందరితో పాటు నిలబడతాము.

## చర్చకోసం ప్రశ్నలు

1. ఏ భావంలో ఈ పాఠము యొక్క లేఖన భాగము "సాహిత్యపరమైన ఆటంకాల జాబితా"గా ఉంటుంది?
2. యేసు, రాజైన తర్వాత మొదటి మూడు దశాబ్దాలలో ఆయన సువార్తీకరణ కార్యక్రమముతో, రోమా క్రైస్తవులకు పౌలు వ్రాసిన పత్రిక ఎలా సరిగ్గా సరిపోవునో వివరించుము.
3. దేవుని ప్రజలు సమాజముగా కూడుకోవటములో క్రైస్తవులు తమ్మును తాము నిర్వహించుకొను దానిని గూర్చి విశిష్టమైనది ఏమిటి?
4. పై ప్రశ్నకు నీవిచ్చిన జవాబు పౌలు పత్రిక యొక్క తక్షణ ఉద్దేశానికి ఎలా సంబంధించినదై యుంటుంది?
5. అనేకమైన రూపకాలంకార ప్రశ్నలను పౌలు ఎలా ఉపయోగించుకున్నాడు?
6. రోమా పదవ అధ్యాయము 11 మరియు 13 వచనాలలో పాతనిబంధన వాక్యముల మధ్య "యూదుడని గ్రీసు దేశస్థుడని బేధములేదు" అను మాటలను పౌలు ఉంచిన విధానం రోమా పత్రిక వ్రాసిన అతని ఉద్దేశానికి ఎలా సంబంధము కలిగియుంది?
7. ఇశ్రాయేలుకు దేవుని వాక్యాన్ని ప్రకటించి బోధించుటకు ఆయన ఎవరిని పంపాడు?
8. పౌలు యొక్క అలంకార రూపక ప్రశ్నలకు సరియైన జవాబు నివ్వడానికి అతడుపయోగించిన మూలము ఏమిటి?
9. ఇశ్రాయేలుపై ఉన్న చివరి తీర్పు ఏమిటి? మరియు ఈ ప్రకటనను చేయడానికి పౌలు ఎవరిని ఎంచుకున్నాడు?
10. దేవుడు తన ప్రజలను విసర్జించెనా? దయచేసి నీ జవాబును వివరించుము.